క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు రంగోయి విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పలాస: మండలంలోని రంగోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న డొక్కర అక్షయ్ రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల చిత్తూరు జిల్లా నగరిలో జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొని జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయులు అక్షయతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం టి.హేమారావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యా పరికరాల పంపిణీ



పరికరాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

కంచిలి: 2022–23 విద్యా సంవత్సరానికిగాను కంచిలి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ నిధులతో కొనుగోలు చేసిన విద్యా, క్రీడా పరికరాలను మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాం ప్రసాద్ చేతులమీదుగా ఆయా పాఠశాలల యాజమాన్యాలకు గురువారం పంపిణీ చేశారు. మొత్తం 11 పాఠశాలలకు వీటిని అందజేసినట్లు హెచ్ఎం సీతారాంనాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అంపురంలో నేత్ర వైద్య శిబిరం



నేత్ర వైద్య పరీక్షలు చేస్తున్న కిరణ్‌కుమార్

కంచిలి: మండలంలోని అంపురంలో హెల్ప్ ఏజ్ ఇండియా సౌజన్యంతో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 65 మందికి కళ్ల పరీక్షలు నిర్వహించారు. 13 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. మరో 15 మందికి మందులు పంపిణీ చేశారు. 10 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో నేత్ర వైద్యసహాయకుడు వి.కిరణ్‌కుమార్, సర్పంచ్ మద్ది మోహిని అప్పారావు, ఆర్ఎంపీ నీలయ్య, ఏఎన్ఎం లలిత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద పెళ్లి కుమార్తెకు సాయం




నగదు అందిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

కాశీబుగ్గ: దిమిలాడ గ్రామానికి చెందిన నిరుపేద పెళ్లి కుమార్తెకు పలాస నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరపున రూ.30,843 నగదు, చీర అందజేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ షణ్ముఖరావు, పలాస అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి, వజ్రాల విష్ణు, ఆరిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

కవిటి: మండలంలోని ఆర్.భైరిపురంలో అఖిలాండేశ్వరి అమ్మవారి సింహద్వార ప్రతిష్ఠాపన ఉత్సవాలలో భాగంగా శని, ఆదివారాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. డేఅండ్‌నైట్ జరిగే ఈ పోటీల్లో ఉద్దానం, శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి హరిత అందజేసిన ప్రోత్సాహకాలతో విద్యార్థులు

నందిగాం: మండలంలోని లఖిదాసుపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి హరిత పలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇటీవల పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. 8వ తరగతి విద్యార్థి బి.జస్వంత్ అంబేడ్కర్ వేషధారణలో రాజ్యాంగ పీఠికపై ఇచ్చిన ప్రసంగం, సెల్‌ఫోన్ వల్ల కలిగే నష్టాలు, క్రమశిక్షణపై 6,7వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటికలను జడ్జి ప్రశంసించారు. గురువారం డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్, పుస్తకాలను హెచ్ఎం చిలుకు కృష్ణారావు ద్వారా విద్యార్థులకు అందజేశారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



టెక్కలి రూరల్: బార్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వాణి



ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



ఇచ్ఛాపురం రూరల్: దొంకూరులో కరపత్రం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కవిటి: కవిటి-3 సచివాలయంలో గ్రాడ్యుయేట్లతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రాడ్యుయేట్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల బరిలో నిలిచిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు సీతంరాజు సుధాకర్, నర్తు రామారావులకు మద్దతుగా జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పార్టీ నేతలు శుక్రవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు జల్లు యుగంధర్, పూడి నేతాజీ, పూడి లక్ష్మణరావు, పినింటి జయరావు, పి.నీలాచలం, దుద్ది ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: వైఎస్సార్ సీపీ మద్దతుతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోటబొమ్మాళిలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపీటీసీ కె.శ్రీనివాసరెడ్డి, బద్దు అప్పన్న, కొత్తమ్మతల్లి కమిటీ చైర్మన్ బోయిన మాధవి, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కోఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజూబాయ్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు డొంకూరు, లక్ష్మీపురం, శ్రీకృష్ణపురం గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, లోపింటి దీనబందురెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, పులకల డొంబురు పాల్గొన్నారు.

పలాస: సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా బొడ్డపాడు, రంగోయి, మాకన్నపల్లి, నీలావతి తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మచ్చ ధనరాజు, సొర్ర కామన్న, సొర్ర తిరుపతిరావు, దువ్వాడ రవి, సైని దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాసలోని 29వ వార్డు, పరిసర ప్రాంతాల్లో సుధాకర్‌కు మద్దతుగా వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, వార్డు ఇన్‌చార్జి తూముల శ్రీనివాసరావు, తంగుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం:మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వోన్నత పాఠశాల, ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కేజీబీవీ, బెల్లుపడ, పంజావీధి, బ్రాహ్మణవీధి, కండ్రవార్డు, ఫకీర్‌పేట, బెల్లుపడ కాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ బాలికోన్నత పాఠశాలల్లో వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులంతా సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు బి.జగన్, పి.తేజేశ్వరరావు, నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మాకన్నపురం, బుసాబద్ర, శారదాపురం ప్రభుత్వ పాఠశాలల్లో వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు తదితరులు పాల్గొన్నారు.



పలాస: రంగోయి హైస్కూల్లో ఉపాధ్యాయులను కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు



కాశీబుగ్గ: పలాసలో ప్రచారం నిర్వహిస్తున్న పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్, నాయకులు



సోంపేట: ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ తడక యశోద

నర్తు రామారావు అభ్యర్థిత్వాన్ని బలపర్చాలి



నమూనా బ్యాలెట్లను లెక్కించి చూపిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్, నర్తు రామారావు తదితరులు

కంచిలి: జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని, దీనికి అనుగుణంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లంతా బలపరచాలని జెడ్పీ చైర్మన్ పిరియా విజయ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అధ్యక్షతన జక్కర గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్తు రామారావు ఫోటో ఉన్న ఒకటో నంబర్ కాలమ్ ఎదురుగా కుడి పక్కన బాక్సులో పోలింగ్ స్టేషన్లో పీఓ ఇచ్చిన పెన్నుతో మాత్రమే ‘1’ అంకె రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమన్వయకర్త సాయిరాజ్ మాట్లాడుతూ రామారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి నర్తు రామారావు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ కార్పొరేషన్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారావు రౌతో, ఎంపీపీలు డాక్టర్ ఎస్.దాస్, పైల దేవదాస్‌రెడ్డి, కడియా పద్మ, బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యులు ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు లాభాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, గుమ్మిడి రామదాసు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఇప్పిలి కృష్ణారావు, ఉప్పాడ రాజారెడ్డి, దేవరాజ్‌సాహు, మద్దు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బందిపై మంత్రికి ఫిర్యాదు



మంత్రి అప్పలరాజుకు వినతిపత్రం అందిస్తున్న సురేష్

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తన కుమార్తె మృతిచెందిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు గురువారం మంత్రి సీదిరి అప్పలరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు రాజాం సురేష్ మాట్లాడుతూ శిశువు మృతి చెందిన బాధలో తాముంటే తప్పంతా తమదే అంటూ సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నంనాయుడు మాట్లాడటం సరికాదన్నారు. తమకు వెంటనే న్యాయం చేయాలని కోరారు.

శిశువు మృతిపై విచారణ చేపడుతున్నాం



మాట్లాడుతున్న డీసీహెచ్ భాస్కరరావు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ఇటీవల జరిగిన శిశువు మరణంపై విచారణ చేపడుతున్నామని డీసీహెచ్ భాస్కరరావు అన్నారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శిశువు తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నడూ పరీక్షలు చేసుకోకపోవడంతో పాటు ఉమ్మనీరు లేకపోవడం, నాలుగో కాన్పు కావడం వంటి సమస్యలు ఉన్నాయని నర్సులు చెబుతున్నారని, డ్యూటీలో ఉండాల్సిన సిబ్బంది లేకపోవడంపైనా విచారణ చేపడుతున్నామని చెప్పారు. నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డబ్బీరు భవానీ శంకర్, సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నంనాయుడు, డాక్టర్ పాపినాయుడు, డాక్టర్ అగ్గున మేఘన, డాక్టర్ అశ్విని, డాక్టర్ మోనిక, డాక్టర్ గీతా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

మర్కటం తెచ్చిన తంటా!

మందస: ఓ మర్కటం తన చేష్టలతో విద్యుత్‌ను షార్ట్ సర్క్యూట్ అయ్యేలా చేసింది. మందస మండలం కొత్తపల్లిలో ఓ కోతి విద్యుత్ తీగలపై గెంతుతూ జంపర్‌పై దూకింది. విద్యుదాఘాతానికి అది సొమ్మసిల్లి తేరుకుని, వెళ్లిపోయినప్పటికీ అప్పటికే విద్యుత్ తీగల నుంచి మంటల చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ కావడంతో సుమారు 50 విద్యుద్దీపాలు కాలిపోగా, కొందరి ఇళ్లల్లో విద్యుత్ పరికరాలు కూడా దెబ్బతిన్నాయి. గ్రామంలో అంధకారం అలుముకోవడంతో సర్పంచ్ సేనాపతి దివ్య గురువారం విద్యుత్ సిబ్బందితో కొత్త బల్బులు వేయించా రు. ఉపసర్పంచ్ దివాకర్‌పాణిగ్రాహి, ఎస్.ఈశ్వరరావు, వై.సోమనాథం, సోమేశ్వరపాణిగ్రా హి, సేనాపతి మురళీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ముఖద్వారం ప్రారంభం



వజ్రపుకొత్తూరు రూరల్: చినడోకులపాడులో దాతల సహకారంతో నిర్మించిన పెద్దమ్మ తల్లి ముఖద్వారాన్ని గురువారం ప్రారంభించారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యువత, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఏఈ ఎస్.భూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ మందస, 33 కేవీ సోంపేట విద్యుత్ లైన్లు, స్తంభాలు మారుస్తున్న సందర్భంగా శ్రీనివాసనగర్, నెమలికొండ, ఎంపీడీఓ కార్యాలయం ప్రాంతం, పాత జాతీయ రహదారి, రోటరీనగర్, నెహ్రూనగర్, నెమలినారాయణపురం, కాలేజీ రోడ్డు, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు కోత ఉంటుందని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకాధికారి ఆర్.సూర్యారా వు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఇన్నేశుపేల–బలరాంపురం జంక్షన్ వద్ద ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రథమ చికిత్స, సీపీఆర్, అగ్ని ప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

మహిళలను గౌరవించడం సంప్రదాయం



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం

కవిటి: మహిళలను గౌరవించడం భారతీయ సంస్కృతీ సాంప్రదాయానికి ప్రతీకని కార్గిల్ పోరాట వీరుడు బి.జయకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినులు జయలక్ష్మి, రాధిక, అరుణకుమారిలను గురువారం సిబ్బంది ఘనంగా సన్మానించారు.

వైభవంగా సామూహిక ఉపనయనాలు



బిగొనపపుట్టుగలో ఉపనయనాలలో పాల్గొన్న బాలురు

కవిటి: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం సామూహిక ఉపనయనాలు వైభవంగా నిర్వహించారు. ప్రగడపుట్టుగ కోదండ రామాలయం, చండిపుట్టుగ రామాలయం, బిగొనపపుట్టుగ గ్రామాల్లో పలువురు దంపతులు బిడ్డలకు ఉపనయనాలు చేశారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నాయకులు

మందస: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బడే పాపారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గుంట కేశవరావు, వాయలపల్లి నారాయణరావు, కోశాధికారి శిస్టు నవీన్‌చంద్ర, జాయింట్ సెక్రటరీ అంపోలు త్రినాథరావు, దువ్వు రామారావు పాల్గొన్నారు.

అట్టాడకు సత్కారం



అట్టాడ మురళీమోహనరావును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

కోటబొమ్మాళి: కోటబొమ్మాళికి చెందిన అట్టాడ మురళీమోహనరావు ఇటీవల వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అట్టాడను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గురువారం టెక్కలిలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, చింతాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సోంపేట: మండలంలోని బెంకిలి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జైభీమ్ సేన ఆధ్వర్యంలో గురువారం నోట్ పుస్తకాలు, వర్క్ బుక్‌లు, విద్యా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగిరి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బత్తుల మోహనమ్మ, నగిరి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులు.. అభివృద్ధికి వారథులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: గృహ సారథులు అభివృద్ధికి వారథులుగా నిలవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గురువారం కోటబొమ్మాళి-1, 2, రేగులపాడు సచివాలయాల పరిధిలోని గృహసారథులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, ఎంపీటీసీలు కె.శ్రీనివాసరెడ్డి, దుంగ దేవి, బొడ్డు అప్పన్న, కొత్తమ్మతల్లి కమిటీ చైర్మన్ బోయిన మాధవి, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ సిమ్మన్న, మండల కోఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజూబాయ్, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, దుంగ చిన్నమ్మడు, నూక సత్యరాజ్, ఎస్.వి.రమణ, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు అట్టాడ మురళీమోహనరావు, నాయకులు తర్ర కామినాయుడు చింతాడ అనిరుద్రుడు, ఇర్రి చిరంజీవి, డి.ప్రదీప్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కాశీబుగ్గ: పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి చాపర వేణుగోపాలరావు డిమాండ్ చేశారు. గురువారం కాశీబుగ్గలోని గాంధీ మండపం వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.మోహనరావు, నెయ్యిల గణపతి, మున్నా, శాంతారావు, ఎన్.ఢిల్లేశ్వరరావు, కె.హేమసూదన్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల్లో రూ.2.40 లక్షలు స్వాహా!

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామ సంఘంలో స్వయం శక్తి సంఘాల మహిళలకు చెందిన స్త్రీ నిధి రుణాల్లో రూ.2.40 లక్షలు స్వాహా అయ్యింది. గ్రామానికి చెందిన ఏపీజీవీబీ కస్టమర్ సర్వీస్ పాయింట్ నడుపుతున్న టి.జయశ్రీ ఎస్‌హెచ్‌జీలు చెల్లించిన మొత్తాలను బ్యాంక్‌లో చెల్లించకుండా ఆ నగదును వేరే అవసరాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామైక్య సంఘాల అంతర్గత ఆడిట్‌లో ఆరు మాసాల కిందటే ఈ బాగోతం బయటపడగా బ్యాంక్ అధికారులు, వీఓఏ, సీఎస్పీ గుట్టుగా దాచినట్లు తెలిసింది. రెండు రోజులు కిందట పూండి ఏపీజీవీబీ అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టినా ఆ సొమ్ములు ఏమయ్యాయో తేల్చలేదు. బ్యాంక్ లింకేజీలకు చెందిన రుణాలు చెల్లింపుల్లో కూడా అవకతవకలు బయటపడినట్లు తెలుస్తోంది. స్వాహా అయిన నిధులు లెక్క తేలకపోవడంతో సీఎస్పీని స్వయం శక్తి సంఘాల మహిళలు, సర్పంచ్ దున్న రత్నంబాలరాజు నిలదీశారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ విదాకచసాగర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై వెలుగు ఏపీఎం జాంబవతిని వివరణ కోరగా నిధులు స్వాహా కావడం వాస్తవమేనన్నారు. దీనికి కారకురాలిగా భావిస్తున్న జయశ్రీని సీఎస్పీ బాధ్యతలను నుంచి తప్పించారని తెలిపారు. ఆమెపై విచారణ కొనసాగుతోందని, రెండు రోజుల్లో సమాధానం రాకుంటే చర్యలు చేపడతామని చెప్పారు. కాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జయశ్రీ మళ్లీ బ్యాంక్‌లోనే వేరే సీఎస్పీ నుంచి యంత్రాన్ని తెచ్చి లావాదేవీలు నడుపుతున్నా ఏపీజీవీ బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి



కార్డులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్డీఎంఏ నాగరాజు

ఇచ్ఛాపురం: ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు మున్సిపాలిటిలోని పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీఎంఏ జి.నాగరాజు సిబ్బందికి సూచించారు. ఇచ్ఛాపురం పురపాలక సంఘం కార్యాలయాన్ని గురువారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ రెవెన్యూ, సచివాలయం అడ్మినిస్ట్రేటివ్, వెల్ఫేర్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుపడాలని, ఇంటింటా చెత్తసేకరణ శతశాతం అమలు కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల్లోని పన్నుల వసూలు గతేడాది కంటే 35 శాతం వృద్ధి సాధించాయని వివరించారు. నీటి పన్ను, షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతరం సేవా సమితి చేయూత



హర్షవర్ధన్‌కు వీల్ చైర్, చెక్ అందిస్తున్న ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: నందిగాం మండలం హరిదాసుపురం గ్రామానికి చెందిన సోపేటి హర్షవర్ధన్ అనారోగ్యంతో బాధపడుతూ రెండు కాళ్లు పని చేయకపోవడంతో పూండికి చెందిన యువతరం సేవా సమితి అండగా నిలిచింది. గురువారం అతని ఇంటికి వెళ్లి రూ.16 వేలు చెక్కు, వీల్‌చైర్‌ను అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు చింత మురళీ, కార్యదర్శి గొరకల అశోక్, బత్తిని రమేష్, గాడి అఖిల్, గున్న వెంకటరమణ, గొరకల విఘ్నేష్, నిహాల్, సునీల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.